
PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 235 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 22 ఆగస్టు 2025


## రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి




## ఇండియా కూటమి తీరు దారుణం





## కాళేశ్వరంపై

# వాడీవేడిగా వాదనలు

**విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్**

**ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?**

**చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు**

**హైదరాబాద్,21 (పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. మిగతా2లో...

## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి

# నామినేషన్

**- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే**



**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. మిగతా2లో...

## నేడు బీహార్, బెంగాల్లో

# మోడీ పర్యటన

**- రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**



**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):**భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ మిగతా2లో...

## భారత్‌లో పెట్టుబడులు

# పెట్టండి

**- విదేశాంగ మంత్రి జైశంకర్**






## పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

**- అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం**

**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):**ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 .. పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. మిగతా2లో...



## మూసీ సుందరీకరణ

# పేరుతో దోపిడీ

**మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్, 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు– చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి మిగతా2లో...

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని

# మాట్లాడుతున్నావ్

**తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా**

**యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదాద..?**

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్, 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా.. అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, మిగతా2లో...

## మేడారంలో 40 కోట్లతో

# స్మృతి వనం

**- మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**




## జర్నలిస్టుల భూములపై

# సుప్రీం తుది తీర్పు

**- గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలం గాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీం కోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం మిగతా2లో...

# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ –ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ– ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు– బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి: విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)


తెరలేపిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు– గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు– తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు– ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు– చేసినట్లు– వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు–ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ– కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి



**న్యూఢిల్లీ,ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాలల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని విమర్శించారు. పరిహార సెస్సు కొనసాగించి.. ఆదాయాన్ని పంచాలన్న భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# మేడారంలో 40 కోట్లతో స్మృతి వనం

## • మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** మేడారంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు– రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురు వారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతర కు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు– మంత్రి ధనసరి అనసూయ వెల్లడించా రు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు–ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు– చేస్తున్నట్టు– చెప్పారు. దీనితో పాటు– అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు– తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు– కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు– కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ– సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు– మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పను లను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు– తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు– వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరఫున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు–కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే



జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్ఏలులు, ఐఎఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు. అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు.సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# ఇండియా కూటమి తీరు దారుణం

## • మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల



మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# భూమి లేని వ్యవసాయ కూలీలందరకి ఇందిరమ్మ అత్మీయ భరోసా అందించాలి

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్



**హన్మకొండ ఆగస్టు 21(పిసిడబ్ల్యు న్యూస్):** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్షను విడనాడాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. గురువారం హన్మకొండలోని సుందరయ్య భవన్‌లో దళిత బహుజన ఫ్రంట్,తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో భూమిలేని వ్యవసాయ ఉపాధి హామీ కూలీలందరి కి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని రౌండ్ టెబుల్ సమావేశాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ సమావేశానికి డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అధ్యక్షత వర్గంగా కొనసాగిన సమావేశంలో ముఖ్య అథిదిగా పాల్గొన్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని బడ్జెట్ లో 1200 కోట్లను కేటాయించి కేవలం 50 కోట్లను మాత్రమే కూలీలకు చెల్లించారన్నారు. 2025 జనవరి10 న రాష్ట్ర పంచాయతి రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ విడుదల చేసిన జీఓ 42 ప్రకారం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి సంవత్సరానికి రూ.12 వేలను రెండు విడతలుగా చెల్లిస్తామని ప్రకటించారని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజు లు పని చేసిన కూలీలకు చెల్లిస్తామని షరతు విధిం చిందన్నారు. ఈ మేరకు జనవరిలో గ్రామ సభలు పెట్టి 4.97,545 మంది భూమి లేని వ్యవసాయ కూలీలుగా పథకానికి అర్హులుగా గుర్తించగా మరో రెండు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నార న్నారు. దాదాపు 7 లక్షల మంది కూలీలకు మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 400 కోట్లు అందించాల్సి వుండగా జనవరిలో కేవలం 83,887 మంది కూలీలకు మొదటి విడత రూ 6000 వేల చొప్పున 50 కోట్లు చెల్లించి ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు.హనుమకొండ జిల్లాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి 10,202 మంది భూమి లేని వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలను ఎంపిక చేసి కేవలం 593 మందికి మొదటి విడత ఆర్థిక సహాయం అందజేశా రన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత జూలై నెలలో చెల్లించాల్సి వుండగా అ ఊసే ఎత్తడం లేదన్నారు . ప్రభుత్వం రైతు భరోసా 8 వేల కోట్లు రైతులకు చెల్లిం చి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరొసా అందించ కుండా ఇందిరమ్మ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఆత్మను వంచన చేస్తు కూలీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. రాజ్యాంగం అమలు లోకి వచ్చిన జనవరి 26 న అర్భాటాంగా ఈ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం మాటల్లో రాజ్యం రక్షణ అంటూ చేతల్లో రాజ్యాం గాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి చుక్కయ్య మాట్లాడుతూ ప్రభుత్వ హామీ ప్రకారం వ్యవసాయ కూలీ కుటుంబాల అందరికి ఇందిరమ్మ అత్మీయ భరోసాను సాధించుకు నేందుకు దశల వారిగా ఐక్య ఉద్యమం చేపడు తామని తెలిపారు. ఈ సమావేశంకు డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అధ్యక్షత వర్గం వహించగా, ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురా లు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్, ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మెన్ మాదాసి సురేష్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, నాయకులు దుర్గం పుష్పలత, కౌసల్య,సుదర్శన్, మోరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఒక్కపూట పని అమలు చేయాలి

- లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుంది
- సిఐటియు హసన్ పర్తి మండల మహాసభ పిలుపు







**హన్మకొండ ఆగస్టు 21(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు హసన్ పర్తి మండల 2 వ మహాసభ హసన్ పర్తి లోని విజయ గార్డెన్లో గురువారం సందెల బిక్షపతి, లింగాల ప్రియాంక, పుట్ట రాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభకు సిఐటియు మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బరుపట్ల మహేష్ టి. ఉప్పలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి. ఉప్పలయ్య మాట్లాడు తూ..సిఐటియు మున్సి పల్ యూనియన్ గ్రేటర్ వరంగల్ హనుమకొండ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరూ ఒక్క పూట పనిని కోరుకుంటున్నారని, ఇది రాష్ట్రంలో అనేక కార్పొరేషన్లు మున్సిపాలిటీ లలో అమలు జరుగు తున్నది. కానీ వరంగల్ కార్పొరేషన్ లో మాత్రం ఎందుకు అమలు చేయరని సిఐటియు మున్సిపల్ అధికారుల పట్ల చూపు తున్న వివక్షను, ఖండించా లని, టి ఉప్పలయ్య అన్నారు. మున్సిపల్ కార్మికులు నాలుగు సార్లు తంబు వేయటానికి అనేక ఇబ్బందులు పడుతున్నా రని, దీనివల్ల టైం కూడా వృధా అవుతుందని, ఏ పర్పస్ కోసం నాలుగు సార్లు తంబు వెయ్యాలని పెట్టారో, అది సాధ్యం కాదని ఆచరణలో రుజువుతుందని టి ఉప్పలయ్య బరపట్ల మహేష్ అన్నారు. ఒక్క పూట పని అమలు చేసేంతవరకు మున్సిపల్ కార్మికులకు రెండుసార్లు మాత్రమే తంబు వేయించాలని సిఐటియు మహాసభ డిమాండ్ చేసింది. హార్టికల్చర్, వాటర్ సప్లై, మలేరియా విభాగాల లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కలెక్టర్ గెజిట్ ప్రకారం పెరిగిన వేతనాల ను వెంటనే అమలు చేయాలని హసన్ పర్తి మండల రెండవ మహాసభ తీర్మానం చేయడం జరిగింది. ఆల్ హెవీ వెహికల్స్ డ్రైవర్స్ పెరిగిన వేతనాలు 20500/రూ.లు ఏరియర్స్ తో సహా వెంటనే అమలు చేయాలని మహా సభలో మున్సిపల్ యూని యన్ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య మాట్లాడారు.అనంతరం రాబోయే మూడు సంవత్సరాల కాలం వరకు మున్సిపల్ కార్మికుల సమస్యలపై పని చేయడానికి 29 మంది సభ్యులతో మండల కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిసిఐటియు మున్సిపల్ యూనియన్ హసన్ పర్తి మండల అధ్యక్షులుగా సందెల బిక్షపతి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా జన్ను లక్ష్మణ్, సంఘాల రోహిత్ ఉపాధ్యక్షులుగా జి పాపయ్య, లింగాల ప్రియాంక, జన్ను రజిత. గౌరవ అధ్యక్షులుగా పుట్ట రాజు, మండల కార్యదర్శి గా బొంకూరి నాగరాజు సహాయ కార్యదర్శులుగా గాదె కుమార్, మేకల కిషోర్, సంఘాల సందీప్, కోశాధికా రిగా సంఘాల ప్రణయ్, గౌరవ సలహాదారుగా రేణికుంట్ల కొమురయ్య, కూర సుజాత వీరితో పాటు మరో 15 మందితో మొత్తం 29 మంత్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



**గంగాధర ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ గారిని కలిసి తమ బాధలు చెప్పుకునే అవకాశం కల్పించాలి.గంగాధర. మండలం.రాష్ట్రంలోని తాజా మాజీ సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి గ్రామపంచాయతీలలో నిధులు జమచేయాలని కోరుతూ మరియు కరీంనగర్ జిల్లాలోనీ చొప్పదండి నియోజకవర్గంలో ఈనెల 24 న,,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పర్యటిస్తున్న సందర్భంగా ఆమెను కలిసి తమ బాధలు చెప్పుకునే అవకాశాన్ని స్థానిక ఎమ్మెల్యే.మరియు పోలీసులు కల్పించాలని సర్పంచుల జేఎసి.కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జోగు సాగర్.డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అభివృద్ధి పనులకు చేసిన అప్పులు తీర్చలేక తీవ్రమైన మనోవేదనకు గురై సర్పంచులు చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇస్తూ సర్పంచులకు ఇవ్వాల్సిన బిల్లులు ఇచ్చి వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటికీ ఏడాదిన్నర గడిచినప్పటికీ బిల్లులు ఇవ్వకుండా సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.తమ బాధలు చెప్పుకోవడానికి జిల్లాలో పర్యటిస్తున్న మీనాక్షి నటరాజన్ గారికి వినతి పత్రాన్ని అందజేసి శాంతియుతంగా తమ బాధలు చెప్పుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు ఆమెను కలిసే అవకాశం ఇవ్వకుండా ముందస్తు అరెస్టులు చేయిస్తే మాత్రము తమ పోరాటాన్ని ఉధృతం చేసి పర్యటిస్తున్న నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఎసి రాష్ట్ర నాయకులు మెచినేని నవీన్ రావు.వేముల దామోదర్.శ్రీమల్ల మెగారాజ్.ఎండి నజీర్ హుస్సేన్.జిల్లా నాయకులు మడ్లపెల్లి గంగాధర్.రామిడి సురేందర్.సాగి మహిపాల్ రావు.పంజాల అంజన్న.వడ్లూరి ఆదిమల్లు.ముక్కెర మల్లేశం.బోల్లాడి శ్రీనివాస్ రెడ్డి . పొట్టాల కనకయ్య.తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వ్యక్తికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



**చిట్యాల, ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం.జూకల్ గ్రామానికి చెందిన మంద సమ్మయ్య గత రెండు సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమ య్యాడు వారి నిరుపేద పరిస్థితి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి అతని ఆరోగ్యం గురించి తెలుసుకొని అతని వైద్యానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ అందజేత



**చిట్యాల, ఆగస్టు 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.వారు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు (ముప్పై ఐదువేల రూపాయల) వార్షిక ప్రీమియంతో ఆరు సంవత్సరాల క్రితం పాలసీ చేశారు. ఆ పాలసీకి సంబంధించిన బీమా క్లెయిమ్ 10,20,000/-(పదిలక్షల ఇరవై వేల రూపాయలు పెన్షన్ తో కలిపి) నామినీ అయినటువంటి చింతకింది రవి కి మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ DM వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా పాలసీలు చేసుకోవాలని చెప్పారు.పరకాల బ్రాంచ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ ఆదాయానికి తగినంత బీమా ప్రతి కుటుంబానికి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ అల్లం రాజు ,జంగిలి అనూష ,రాజేందర్,తిరుపతి గ్రామ పెద్దలు రాంరెడ్డి జనార్దన్ రెడ్డి ,సంస్థ ఉద్యోగులు సందీప్,అనిల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన జె.సి.జె.కోర్టు ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

- ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేస్తున్న నర్సాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యు న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతన జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధంగా ఉంది, కోర్టు ప్రారంభోత్సవానికి తేదీ ఆగస్టు 24.2025 ఆదివారం రోజున ఉ:11గం,,కు హైకోర్టు న్యాయమూర్తి సంగారెడ్డి జిల్లా పోర్ట్ పోలియో సూరేపల్లి నంద,సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర, చేతుల మీదుగా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టును ప్రారంభించనున్నట్లు సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.విష్ణువర్ధన్ రెడ్డి, నర్సాపూర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దాసరి శ్రీధర్ రెడ్డి,నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు బేగరి బాలకిషన్,కే.ఏ.శ్రీనివాసరావు, ఏ.శ్రీనివాస్,కే.ప్రకాష్,కోర్టు ఏర్పాట్లకు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తూ పత్రికముఖంగా న్యాయవాదులు వెల్లడించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ దమ్మగొని రవీందర్ గౌడ్, జిన్నారం పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎనగండ్ల నరేందర్, బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొనగా ఈ సందర్భంగా జిన్నారం మున్సిపల్ లో కోర్టు ఏర్పాటుకు జరుగుతున్నందున స్థానిక ప్రజాప్రతినిధులు,యువజన నాయకులు,కక్షిదారులు హర్షిస్తున్నారు.

# శ్రీమతి తన్వి, శ్రీ పృథ్వీరాజ్‌లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ పావన దినాన మీ ఇద్దరి బంధం మరింత సుస్థిరమై, ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం, విజయాలు ఎల్లప్పుడూ మీ జీవితాలను నింపాలని MDR యువసేన కుటుంబం తరపున హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తున్నా ము.ఈ సందర్భంగా MDR యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పెళ్లిరోజు వేడుకలు నిర్వహించబడింది. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి, ప్రజలతో కలిసిమెలిసి నడిచే దంపతులు అయిన శ్రీమతి తన్వి , శ్రీ పృథ్వీరాజ్ లకు భవిష్యత్తు మరింత శుభవంతం కావాలని కోరుకుంటున్నాము.

# నేటి తెలంగాణ బంద్‌కు ముంబైకర్ల సంఘీభావం.

**హైద్రాబాద్,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో నేటి హైద్రాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ ఓ/బీసీ విద్యార్థులు ఇచ్చిన న్యాయపూర్ణ తెలంగాణ బంద్ కు ముంబై తెలంగాణ ఉద్యమకారులు సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అస్తిత్వం ఆత్మగౌరవం భూమి నీళ్ళు నిధులు ఉపాధి స్థానిక ప్రజలకే దక్కాలనే నినాదం పేరున జరిగింది. అయితే నేటి మార్వాడి హఠవ్ తెలంగాణ బచావ్అనే ఉద్యమంలో ఇవే అంశాలు పోరులో ఇమిడి ఉన్నాయి.కావున దేశానికే ఆదర్శమైన ఓయూ కు చెందిన సైద్ధాంతిక పోరాట విద్యార్థులు లేవనెత్తిన ఉద్యమం సరైనదేనంటూ తాము భావిస్తున్నాం. ఎక్కడైతే కల్తీ కుట్ర మోసం దోపిడి ఉంటుందో అక్కడ పోరాటం చేయడం తెలంగాణ ప్రజలకు కొత్తేమీ కాదంటూ బహుజన సమాజ్ పార్టీ మహారాష్ట్ర నాయకులు నాగ్ సేన్ మాలజీ,ముంబై తెలంగాణ ఉద్యమకారులైన ఎలిజాల శ్రీనివాస్ రజక్, కాసుల నరసింహ గౌడ్, గవ్వల శ్రీనివాస్ కురుమ, ఎల్డి రఘు పద్మశాలి వెల్లడించారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమకర్త గాయకులు తెలంగాణ శ్యాం గారు ముంబైకర్లను సంప్రదించి, మార్వాడి గో బ్యాక్ ఉద్యమ వాస్తవికతను వివరించినందుకు ముంబైకర్లచే వారికి సెల్యూట్.

## ఆర్థిక సహాయం అందజేసిన ఆటో యూనియన్ సభ్యులు.



**గంగాధర ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగారం మండలంలోని కురిక్యాల ఆటో యూనియన్ కొట్టేపల్లి సాగర్ వాళ్ల భార్య చనిపోవడం జరిగింది వారికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబం కావున వారికి ఆటో యూనియన్ సభ్యులందరూ 11300/ రూ.లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఆటో యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకి ఆన్లైన్ తప్పనిసరి



**గంగాధర ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గ్రామలలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసే గణేష్ ఉత్సవ నిర్వాహకులకు భద్రత , బందోబస్తు కోసం గణేష్ ఆన్లైన్ నమోదు తప్పనిసరి అని SI వంశీ క్రిష్ణ తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబందించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపాలకు సంబందించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించినది అన్నారు. ఈ సమాచారం ద్వారా భద్రత , బందోబస్త్ ఏర్పాటు చేయడానికి పోలీస్ వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వహకులు గణేష్ విగ్రహాలను వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే ముందు , ముందస్తు సమాచారం పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటరు లేదా మొబైలు నందు అప్లై చేసుకోవాలన్నారు. అందుకోరకు http://policeportal.tspo-lice. gov.in/index.htm అనే సైటు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్ ను పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు.సామాజిక మాద్యమాలలో వచ్చే ఎలాంటి అసత్య ప్రచారాలను నమ్మకూడదని , ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న ,నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని గంగాధర SI వంశీ క్రిష్ణ తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

**- పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్**



**పెద్దపల్లి జిల్లా.ఓదెల: ఆగస్టు 21: (పిసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల గ్రామాలలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం అని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.పై అధికారుల ఉత్తర్వుల మేరకు ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం, గుంపుల శ్రీరామభద్ర దేవాలయం, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు, కార్యాలయాలు, ఓదెల మోడల్ స్కూలు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఓదెల డబల్ బెడ్ రూమ్ కాంప్లెక్స్, ఓదెల మండల గ్రామాలలో గల వివిధ బహిరంగ ప్రదేశాలలో పరిసర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించరాదు, సేవించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

# హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**• పెద్దకల్వలోని ప్రభుత్వ బీసి వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి.ఆగస్టు 21:(పీసీడబ్ల్యూ న్యూస్):** బీసి హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్ద కల్వలోని ప్రభుత్వ బీసి బాలికల వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతీ గృహంలోని విద్యార్థులు, స్టాఫ్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కామన్ డైట్ మెన్యూ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహర పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపాలకు ఉచిత విద్యుత్ అందించండి...

**• విద్యుత్ లైన్, నియంత్రికలు, స్తంభాల వల్ల ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి.. • విద్యుత్ ఎస్.ఈ కి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వినతి...**



**కరీంనగర్,ఆగస్టు21(పీసీడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల కోసం కరీంనగర్ లో ఏర్పాటు చేసే వినాయక మంటపాలకు ఉచితంగా విద్యుత్ అందించాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ లు, నియంత్రికలు,స్తంభాల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రోజున గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి కరీంనగర్ విద్యుత్ శాఖ ఎస్ ఈ కి వినతి పత్రం సమర్పించారు. అత్యంత వైభవంగా, కన్నుల పండుగ నిర్వహించుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈనెల 27 వినాయక చవితి పర్వదినంతో మొదలవుతాయని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా వినాయక మంట పాలు సిద్ధమవుతున్నాయనీ తెలిపారు. ముఖ్యంగా వినాయక మంట పాలకు అవసరమైన విద్యుత్ ను ప్రభుత్వపరంగా ఉచితంగా అందజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హిందూ ప్రజల ప్రథమ ఆరాధ్య దైవమైన శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి వేడుకల ఉత్సవాలు కన్నుల పండుగ గా ప్రతి ఏటా జరుగుతాయని, అందుకే తొమ్మిది రోజులకు అవసరమైన విద్యుత్ ను ఉచితంగా అందించాలని ఆయన కోరారు. అలాగే వినాయకులు తరలి వెళ్లే రహదారులు, మంటపాల వద్ద విద్యుత్ లైన్ ల ఏలాంటి ప్రమాదాలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. లూజ్ లైన్లను , ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్తంభాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బాస సత్యనారాయణ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాడ వెంకట్ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి మాజి కార్పొరేటర్లు బండ రమణ రెడ్డి, కసార్ల ఆనంద్, రాపర్తి ప్రసాద్, దండు కొమురయ్య , కోలగని శ్రీనివాస్, గుజ్జ శ్రీనివాస్ , సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

**కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి, ఆగస్టు 21 (పిసిడబ్ల్యూన్యూస్):** భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపోందించాలని అన్నారు. అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# భారత ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలి...

**• భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డది. • భారత దేశంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిన మోడీ ప్రభుత్వం. • తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలి. • గోదావరిఖని ప్రెస్ మీట్‌లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు**




**గోదావరిఖని,ఆగస్టు21(పీసీడబ్ల్యూ న్యూస్):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం రోజున గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ జరిగింది ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కట్ట రమ పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా వైఫల్యం చెందింది. బీహార్ లాంటి రాష్ట్రంలో 60 లక్షల ఓట్లను తీసివేసి బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికలు జరిగేటట్లు బిజెపి జేబు సంస్థ లాగా భారత ఎన్నికల కమిషన్ పనిచేస్తున్న పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తున ప్రశ్నలకు కూడా భారత ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పకుండా దాటవేత, బెదిరింపుధోరణితో ఎన్నికల కమిషన్ పాల్పడుతున్నది. పోలైన ఓట్లకు ఉన్న ఓట్లకు లక్షల సంఖ్యలో తేడాలు కనిపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పై ఎన్నికల నిర్వహణపై పూర్తిగా నమ్మకం కోల్పోయిన పరిస్థితి ఉన్నది. ఈ స్థితిలో భారత ఎన్నికల కమిషన్ రాజీనామా చేయాలంటే డిమాండ్ చేస్తున్నాం. మోడీ ప్రభుత్వం భారత దేశంలోని అన్ని స్వతంత్ర సంస్థలను సైతం తన గుప్పిట్లో పెట్టుకొని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉన్నది. భారతదేశములో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డ వాతావరణం ఉన్నది. ప్రశ్నించే గొంతులో సైతం లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం పనిచేస్తున్నది. ఈ నేపథ్యంలో బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగానికి 12 నుంచి 15 లక్షల యూరియా అవసరం ఉండగా కేంద్రం ఇప్పటివరకు కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించడం సరికాదు. వెంటనే తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను కేంద్రం కేటాయించి సరఫరా చేయాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ నంది రామయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు తోకల రమేష్, జాడి దేవరాజ్, జిందం రాంప్రసాద్, గుమ్మడి వెంకన్న, పెండ్యాల రమేష్, ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, ఈసంపెల్లి రాజేందర్, పురంశెట్టి బాబు, పుల్లూరి నాగభూషణం, గూడూరి వైకుంఠం, బుషిపాక దేవయ్య, చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కరుణాసాగర్ రెడ్డి

**• సమాజ సేవకు లైన్స్ క్లబ్ నాకు అందించిన బాధ్యత నాకు సంతోషంగా ఉంది**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని లయన్స్ క్లబ్ ఆఫ్ జిన్నారం(ఆదర్శ) ఆవిష్కరణ కొంపల్లిలో జరిగిన 20వ డిస్ట్రిక్ట్ కేబినెట్ ఇన్స్టలేషన్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిన్నారం ఆవిష్కరణ జరిగింది. లోగో ఆవిష్కరణ సర్టిఫికెట్ లను నూతన క్లబ్ ఛైర్మెన్ ఆనంద్,వైస్ ప్రెసిడెంట్ కరుణాసాగర్ రెడ్డి, ట్రెసరర్ ప్రభాకర్ రెడ్డిలకు అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబందు ఛైర్మెన్ రాఘవేంద్ర రావు ,జనరల్ సెక్రటరీ నలగండ్ల అశోక్ లు నూతన క్లబ్ ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్నారని నూతన లయన్స్ క్లబ్ జిన్నారం ఛైర్మెన్ ఆనంద్ కరుణాసాగర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాసాగర్ రెడ్డి హైదరాబాదులోని నిర్వహించిన లైన్స్ క్లబ్ సమావేశంలో కర్ణ సాగర్ రెడ్డి నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు, ఆయన తలపెట్టిన స్వామి వివేకానంద హై స్కూల్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల తల్లిదండ్రుల చిన్నారి చిన్నారులకు తన పాఠశాలలో వందలాదిమంది పేద నిరుపేద విద్యార్థులకు చదువులను ప్రసాదిస్తూ సమాజంలో ఉన్నత శిఖరాలకు ఎదగడం కోసం ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద విద్యాలయం ద్వారా పలు సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజ మార్పు కోసం పరితపిస్తూ ఆయన చేపట్టిన అనేక సామాజిక కార్యక్రమాలకు స్ఫూర్తిగా లైన్స్ క్లబ్ అధినేతలు వారి సేవలను గుర్తించి లైన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు స్వామి వివేకానంద హై స్కూల్ వ్యవస్థాపక చైర్మన్ కర్ణ సాగర్ రెడ్డికి జిన్నారం మండల ఉపాధ్యక్షులుగా బాధ్యతలను అందించడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేయడం జరిగింది, అనంతరం కరుణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నేను తలపెట్టిన మహోన్నతమైనటువంటి కార్య దీక్షకు నేను చేపట్టిన సామాజిక పరమైన సేవా కార్యక్రమాలను గుర్తించి లైన్స్ క్లబ్ ను గ్రామీణ ప్రాంతాల్లో పరిచయం చేస్తూ సేవా కార్యక్రమాలు ముమ్మరం చేయడం కోసం నాకు అందించిన బాధ్యతలను స్వీకరించడంలో చాలా సంతోషంగా ఉందని లైన్స్ క్లబ్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో స్ఫూర్తిగా లైన్స్ క్లబ్ కు పేరు ప్రతిష్టలు తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు నా వెన్న అంటూ ఉంటూ సంపూర్ణ సహకారం అందించిన డా.ఎన్ అశోక్ కుమార్ పటేల్, వడ్ల ఆనంద్ లైన్స్ క్లబ్ అధినేతలకు అభివందనాలు తెలియజేస్తున్న అన్నారు.

## కవ్వంపల్లి సత్యనారాయణను పరామర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...



**కరీంనగర్ జిల్లా ఆగస్టు 21(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందిన విషయం విదితమే. బుధవారం సాయంత్రం మానకొండూర్‌లోని కవ్వంపల్లి ఇంటికి వెళ్లిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ ఎమ్మెల్యేను పరామర్శించారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ 26వేల పెంపు కోసం పోరాడాలి

**కాంట్రాక్ట్ కార్మికులందరికీ దసరా పండగ లోపు బోనస్ ఇవ్వాలి**

**కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలో వందలాది పరిశ్రమల్లో సుమారు 1 లక్ష 80 వేల మంది కాంటాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. అనేక భారీ మధ్యతరహా పరిశ్రమలు అరబిందో, ఎంఎస్ఎన్ అప్టమస్, గ్రాండ్ ఫార్మ, సువెన్ న్యూలాండ్ ఆల్ఫా అంతేయ ఫార్మా వంటి అనేక పరిశ్రమల్లో పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు కానీ వారికి చట్టబద్ధమైన కనీస వేతనాలు ఈఎస్ ఐపిఎఫ్ బోనస్ యూనిఫామ్ షూ క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ వంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు సిఐటియు నాయకులు రాజు సుధాకర్ వెంకటేష్ రోషన్ శ్రీనివాస్ దుర్గయ్య మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మయూరి హాస్పిటల్,రిహాబిలిటేషన్ సెంటర్ గ్రాండ్ ఓపెనింగ్






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం జిహెచ్ఎంసి డివిజన్‌లో నూతనంగా స్థాపించబడిన మయూరి హాస్పిటల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మాదిరి పృథ్వీరాజ్ గారిని నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, సమాజానికి అవసరమైన వైద్య సౌకర్యాలను అందించే దిశగా యువత ముందుకు రావడం ఎంతో సంతోషకరమని, ఇలాంటి ఆధునిక హాస్పిటల్స్ వల్ల స్థానిక ప్రజలకు సమయానికి వైద్య సాయం అందుతుందని, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. అలాగే,యువత సమాజానికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా మరింత మంది ప్రేరణ పొందాలని" పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. గోదావరి అంజి రెడ్డి, హాస్పిటల్ నిర్వాహకులు,స్థానిక ప్రజలు, వైద్యులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్ అసోసియేషన్ బ్రాహ్మణ బ్రిగేడ్ సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం..

**● బ్రాహ్మణ బ్రిగేడ్ సమితి అధ్యక్షుడు మాజేటి వేణుగోపాల్.. ● ముఖ్యఅతిథిగా ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు.. ● తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు యన్ రామచంద్రరావు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 21,(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణులుగా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి బాగోగులను సంక్షేమాన్ని చూడాలని కోరుకుంటూ వారికి విన్నపాన్ని తెలియజేసే విధంగా, నాగారం దమ్మాయిగూడ, కీసర ,చేర్యాల ,షామీర్పేట్, చక్రిపురం, తదితర గ్రామాల్లో ఉన్న బ్రాహ్మణులు అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనానికి శ్రీకారం చుట్టారు.ఆగస్టు 24 వ తారీకు అంటే ఆదివారం నాగారం శివాలయం పక్కన మీనా ఫంక్షన్ హాల్ బ్రాహ్మణ ఆత్మీయ సభ జరుగుతున్నట్టుగా మీడియా సమావేశంలో తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి. వెంకట రమణ అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, ఎం.వి నాగపరిమల ,ఎం మాధవి, ఎస్ శ్రీదేవి,మహంకాళి రామమూర్తి , వి.శ్రీదేవి, ఎస్. శ్రీదేవి, బి. శివ




ప్రసాద్, ఎల్.ఎస్. బద్రిరాజ్, జి.వి. ధనుంజయ్, పి సుధీర్ కుమార్,ఇలా ఎంతోమంది విశిష్ట అతిథులు పాల్గొననున్నారు. బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బ్రాహ్మణ ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ బ్రాహ్మణ బ్రిగేడ్ సమితి బిబిఎస్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రావు . మాజీ మంత్రివర్యులు వేణుగోపాల చారి. రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ రమణచారి ఇలా పలు ప్రముఖులు ఈ కార్యక్రమానికి బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకానున్నారు. బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం ముఖ్య ఉద్దేశం తెలియజేస్తూ నాగారం ధమ్మాయిగూడ ,కీసర ,చీర్యాల ,చామీర్పేట్, చక్రిపురం ,ఇలా ఈ ఏరియాలలో ఉన్న గ్రామంలో ఉన్న బ్రాహ్మణులు అందరూ కలిసి యోగక్షేమాలు మంచి చెడ్డలు ఆత్మీయ పలకరింపు ఏర్పడాలనే సదుద్దేశంతోటే ఈ ఆత్మీయ కలయికలకు ఏర్పాటు చేశామని కార్యనిర్వహణ వర్గం తెలియజేసింది. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి శారద పీఠాధిపతి స్వామీజీలను కూడా పిలవడం జరిగిందని కనుక బ్రాహ్మణ సోదర సోదరీమణులు అందరూ తప్పకుండా ఈ కార్యక్రమానికి రావాలని కోరారు. లంచ్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు.

# తోషిబా పరిశ్రమ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సర్వే.



**కనీస వేతనం 26,000 గా నిర్ణయించాలి....**

**కాంటాక్ట్ కార్మిక సమస్యలపై ఉద్యమం...**

**సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య...**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలో గల తోషిబా పరిశ్రమ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పైన సర్వే చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య మాట్లాడుతూ కనీస వేతనం 26,000గా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనం సవరించకపోవడం దుర్మార్గమని అన్నారు గత పాలకులు ప్రస్తుత పాలకులు కూడా



కనీస వేతనాల పెంచకపోవడం అన్యాయమని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఎంతైనా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు అన్ని పరిశ్రమలలో కాంట్రాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు కల్పించాలని అన్నారు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పైన పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నామని ఆయన అన్నారు రానున్న రోజులో మరింత ప్రత్యేత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు కాంట్రాక్ట్ కార్మికులను పర్మిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు అమలు చేయకపోతే పరిశ్రమల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఏ ఒక్క పరిశ్రమ కూడా కార్మికుల చట్టాలు పటిష్టంగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు ,చట్టప్రకారం బోనసు చెల్లించకపోతే కేసులు వేస్తామని ఆయన అన్నారు, ప్రమాదాలు కూడా జరుగుతుంటే ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు, ప్రమాదాలు జరిగితే హాస్పిటల్లో అడ్మిట్ చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన అన్నారు, నష్టపరిహారం గాని వైద్య ఖర్చులు గాని చాలా మంది చెల్లించడం లేదని ఆయన అన్నారు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాదే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, బంగార్రాజు, ప్రకాష్, నరేందర్, రాజు రాములు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## దార పరిశ్రమలో కార్మికులకు చట్టాపరమైన సౌకర్యాలు లేవు

**కార్మికుల శ్రమను దోచుకుంటున్న ధార పరిశ్రమ యాజమాన్యం**


**కార్మికుల ద్వారా 12 గంటల పని చేయిస్తున్న ధారా కంపెనీ యజమాన్యం**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని దారా కంపెనీలో అస్సాం బాల కార్మికులను బంధించి పనిచేయించుకుంటున్న దారా కంపెనీ యాజమాన్యం యాజమాన్యం అని కార్మికులకు చట్టపరమైన సౌకర్యాలు కల్పించకు ండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న ధార కంపెనీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో దార పరిశ్రమ లో పనిచేస్తున్న కార్మికుల సర్వే నిర్వహించి అనంతరం కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం,యాదగిరి మాట్లాడుతూ దార కంపెనీ యాజమాన్యం,అస్సాం నుంచి తెచ్చుకొని బాల కార్మికులను బంధించి పని చేయించుకుంటున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు కార్మికులను పని చేయించుకుంటూ శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు కార్మికులకు నెలకు 15000 మాత్రమే ఇచ్చి దారా కంపెనీ యాజమాన్యం చేతులు దులుపుకుంటుందని అన్నారు కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం లేదని ఆయన అన్నారు మాకు వేతనం సరిపోతలేదు అంటే కార్మికులకు పై బెదిరింపులకు దిగుతున్నారని ఆయనే అన్నారు కార్మికులకు సేఫ్టీ కూడా ఇవ్వడం లేదని అన్నారు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న ధారా కంపెనీ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుల జిల్లా కార్యదర్శి సురేష్ నాయకులు మల్ల గౌడ్ నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మత్తులు చేపట్టిన బిఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట్, పటేల్ గూడ, సుల్తాన్పూర్, ఐలాపూర్, జానకంపేట, మాదారం ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు లక్షకు పైగా జనాభా ఉన్న అమీన్పూర్ మున్సిపాలిటీలో వృద్ధులు, పిల్లలు, ఉద్యోగులు ప్రతిరోజూ ఈ రోడ్లను వినియోగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గం గుంతలతో నిండిపోవడంతో రాకపోకలు కష్టసాధ్యమయ్యాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో బీరంగూడ కమాన్ నుండి కృష్ణారెడ్డిపేట వరకు 50 కోట్ల రూపాయలతో 100 ఫీట్ల డబుల్ రోడ్డు నిర్మించడం జరిగింది. అదే రోడ్డు ఇప్పుడు వర్షాల వలన పలు చోట్ల గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర సమస్యలు తలెత్తాయి. ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, నా శక్తి మేరకు ప్రధాన దారుల్లో తక్షణమే మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఇది ఐలాపూర్ మాణిక్ యాదవ్ చేపట్టిన 5వసారి రోడ్ల రిపేర్ కార్యక్రమం. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేందుకు నా శక్తి మేరకు నిరంతరంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాను. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిధులు విడుదల చేసి, పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రోడ్లను పూర్తిగా పునరుద్ధరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.

## ప్రజాసంఘాలతో పోస్టర్ ఆవిష్కరణ:

# గూగులోతు కిషన్ నాయక్



**కురవి ఆగస్టు 21(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్,, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఆపరేషన్ కగారు నిలిపివేయాలని, 24 ,,8,,2025, రోజున హనుమకొండ అంబేద్కర్ భవనం లో జరిగే రాష్ట్ర బహిరంగ,సభను విజయవంతం చేయాలని కోరుతూ గుగులోతు కిషన్ నాయక్ సారధ్యంలో ప్రజాసంఘాలతో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ గారు మాట్లాడుతూ చతిస్గడ్ రాష్ట్రాలలో దండకారణ్యంలో ఉన్న 29 రకాల ఖనిజ సంపదను కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించి అక్కడున్న ఆదివాసీలపై గిరిజనులపై దౌర్జన్యకాండ నిర్వహిస్తూ కేంద్ర బలగాలను దింపి హత్యలు చేస్తూ అత్యాచారాలు చేస్తూ మావోయిస్టుల ఏరువేత పేరుమీద కనిజ సంపదను దోచుకొనుటకు ఆదివాసీలను అడవి నుండి తరిమికొడుతూ భారత రాజ్యాంగంలో ఆదివాసి చట్టాలు అనేక ఆదివాసి చట్టాలు ఉన్న చట్టాలను కాలరాశి పీసా,,చట్టం,,5,,6, షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న గిరిజనులను వారి అనుమతి లేకుండా ఎవరు కూడా అడుగుపెట్టొద్దని చెప్తున్నా రాజ్యాంగ చట్టాలను కాలరాస్తూ నాకార్పొరేట్ సంస్థలు వెంటనే ఆదివాసీలకు రక్షణ కల్పిస్తూ ఆపరేషన్ ఖగార్ నో వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉండబడిన చట్టం ఎవరికైనా ఒకటే అని వెంటనే ప్రభుత్వం ఆపరేషన్ కధారణ ఆపి ఆదివాసులకు రక్షణ కల్పిస్తూ మావోష్టులతో వెంటనే చర్చలు జరపాలని వారు కోరారు,, ఎన్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ మాట్లాడుతూ,,, మీసాలు రాజ్యాంగ వ్యతిరేకులు పరిపాలనలో ఉంటూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తూ ఆదివాసి చట్టాలను కాలరాస్తూ అడవి నుంచి కగారు పేరుతో గుడాలను కాలు చేయి చూస్తున్నావారు మోడీ అమిత్యాలు రాజ్యాంగాన్ని కాలరాస్తూ చట్టాలను అమలు జరపక ఆదివాసీలపై ధమనకాండ చేస్తూ ఉన్నారు దాని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ 24 వ తారీకు జరగబోయే మేధావులు ప్రజాస్వామికవాదులు వామపాక్షాల పార్టీలు ప్రజాసంఘాలు అందరు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో కన్వీనర్ గుగులోతు కిషన్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు , టిఆర్ఎస్ మండల నాయకులు జాటోతు రాందాస్ నాయక్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటు సమాచారం

# ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలి

**● కురవి ఎస్సై గండ్ర సతీష్.**



**కురవి ఆగస్టు 21(పి.సి.డబ్ల్యూ న్యూస్):**వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా, కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేయాలని కురవి ఎస్సై గండ్ర సతీష్ తెలిపారు. https://police-portal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,ఏ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్ఠించే రోజు,నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు.అన్ని వివరాలు మండప నిర్వహకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాల నమోదుకి సంబంధించి ఏవైనా సందేహాలుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని,శాంతి భద్రతలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 డయల్ 112 ను సంప్రదించాలని తెలియజేశారు.మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు సామరస్యపూర్వక వాతావరణం లో , శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ కి సహకరించాలని కోరారు. ఇంతకు మునుపు వినాయక మండపం ఏర్పాటు చేసినటువంటి,ఎలాంటి వివాదాస్పదం కాని ప్రదేశంలో మాత్రమే మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలని, విద్యుతు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,స్త్రీలకు చిన్నపిల్లలకు ప్రత్యేకమైన క్వ్యాలైన్లు నిర్వహించి వారిని గౌరవించాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల నిర్వాహకులకు ఎస్సై గండ్ర సతీష్ సూచించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు21(పి.సి.డబ్ల్యూ న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ .గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళిక రూట్ మ్యాప్ ద్వారా, గణేష్ మండపాల ఏర్పాటు విగ్రహాల ఎత్తు, తదితర అంశాలు, పరిశీలించాలని, శాంతి కమిటీలు , ఉత్సవ నిర్వహణ కమిటీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకునేలా కృషి చేయుటకు వారికి సూచించాలన్నారు, మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్ని ప్రమాదాలు జరగకుండా, చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా సంబంధిత నిమజ్జనం జరిగే చెరువుల వద్ద గజఈతగాళ్లను (స్విమర్స్ ) సిద్ధం చేయాలని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో చెరువులు అధిక స్థాయి నీటితో ఉన్నాయని చిన్న పిల్లలు ఈతరానివారు అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ప్రభుత్వ సూచించిన ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్, మత్స్యశాఖ, అగ్నిమాపక, రవాణా, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర అన్ని విభాగాల వారీగా వారికి కేటాయించిన విధంగా పకడ్బందీ గా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్,తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, సంబంధిత విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సూపరిడెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటు సమాచారం నమోదు చేసుకోవాలి

**● సీరోల్ ఎస్సై గండ్ర సంతోష్ .**



**సీరోల్ ,ఆగస్టు 21(పి.సి.డబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా, సీరోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేయాలని సీరోల్ ఎస్సై గండ్ర సంతోష్ తెలిపారు. https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,ఏ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు,నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు.అన్ని వివరాలు మండప నిర్వహకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాల నమోదుకి సంబంధించి ఏవైనా సందేహాలుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని,శాంతి భద్రతలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 డయల్ 112 ను సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు సామరస్యపూర్వక వాతావరణం లో , శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు పోలీస్ శాఖ కి సహకరించాలని కోరారు. ఇంతకు మునుపు వినాయక మండపం ఏర్పాటు చేసినటువంటి,ఎలాంటి వివాదాస్పదం కాని ప్రదేశంలో మాత్రమే మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలని, విద్యుతు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,స్త్రీలకు చిన్నపిల్లలకు ప్రత్యేకమైన క్వ్యాలైన్లు నిర్వహించి వారిని గౌరవించాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల నిర్వాహకులకు ఎస్సై గండ్ర సంతోష్ సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ బుక్స్ అందజేత



**కురవి ఆగస్టు20(పి.సి.డబ్ల్యూ న్యూస్):** స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలుగు సేవా సమితి ఆఫ్ నేబ్రాస్క వారి ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ మోదు గులగూడెం స్కూల్ కురవి మండలం పాఠశాల యందు ఎన్.ఎం.ఎం.ఎస్ (NMMS) వ్రా యబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది .ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు ఏం. సత్యనారాయణ చారీ రమాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద పిల్లలపై చూపించే ఔదార్యా నికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్ .శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని ,కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. స్ఫూర్తి ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ కోశాధికారి ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య సభ్యులు వీరిశెట్టి వినోద్ ఉపాధ్యాయులు సలీం ,రమేష్ ,శ్రీరాములు ,వెంకన్న ,రమేష్ ,సునీల్ ,విష్ణు ,మరియు విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## సంయుక్త సత్యనారాయణ వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన సంయుక్త సత్యనారాయణ స్వామి వ్రతం పూజలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.అనంతరం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో జరిగిన నూతన మయూరి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## స్వామి అమ్మవారికి రుద్ర అభిషేకం, బిల్వ అర్చన రుద్ర హెూమం



**కురవి ఆగస్టు 21(పి.సి.డబ్ల్యూ న్యూస్):** భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానం కురవి యందు మాస శివరాత్రి ని పురస్కరించుకుని స్వామి వారికి అమ్మవారికి మహన్యాస పూర్వక ఏకాదశ వార రుద్ర అభిషేకం, బిల్వ అర్చన, రుద్ర హెూమం మహబూబాబాద్ జిల్లా వాస్తవ్యులు మంచోలియ సూర్యప్రకాష్ దంపతులు కర్తలుగా దేవస్థాన వైదిక బృందము చే నిర్వహించడమైనది ఆలయ చైర్మన్ దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# కురవి గిర్దావర్‌కు మండల ప్రజలు హర్షం

**- యూరియా బస్తాలు తనే స్వయంగా మోసి సహాయం చేస్తున్న గిర్ధవర్ నెల్లూరు రవికుమార్**





**మహబూబాబాద్ జిల్లా, కురవి ఆగస్టు 21(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఆంధ్ర బ్యాంకు కర్షిక సేవ సహకార సంఘం లి.కురవి లో యూరియా బస్తాల కోసం రైతుల కష్టాలు చూసి యూరియా బస్తాలు తనే స్వయంగా మోసి సహాయం చేస్తున్న కురవి మండల గిర్దావర్ నెల్లూరు రవి కుమార్. వారు చేసే సేవకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు.

**- 180 మంది లబ్ధిదారులకు ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):**పేదింటి ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు వెన్నంటి నిలుస్తున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రాపురం రెవిన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదా రులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూ రైన ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మె ల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరులో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.

# ఎస్‌సి వర్గీకరణ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం..

**మంద కృష్ణ మాదిగ బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి మాలలకు అన్యాయం తలపెట్టారు.**

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి.**

**కేంద్ర మంత్రి పెమ్మ సాని చంద్ర శేఖర్ ని కలసిన మాల మహానాడు నాయకులు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారం రోజున ఢిల్లీలోని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆఫీసులో మాల మహానాడు జాతీయ మరియు రాష్ట్ర కమిటీలు కలసి ఎస్సి వర్గీకరణ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల మా వాళ్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ నేతృత్వంలో కేంద్రమంత్రి పెమ్మ దేవ సాని చంద్రశేఖర్ ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా డా పసుల రాంమూర్తి మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ఆధారంగా తెలుగుదేశం ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఎస్సీ వర్గీకరణ పై ఆర్డినెన్స్ వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సుమారు 80 లక్షలకు పై కలిగిన మాలలు అన్ని రంగాలలో యువతకు ఉద్యోగస్తులకు విద్యార్థులకు అన్యాయం చేసే కుట్ర నడుస్తుందని దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని రాష్ట్రంలో అలాగే దేశంలో ఎస్సీలకు సంబంధించిన రిజర్వేషన్లు ఉన్న15%నుండీ 20%వరకు పెంచాలని ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని అలాగే రాష్ట్రంలో జరుగుతున్న దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టటానికి ఎస్సీ ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలని కోరారు ఆయనను కలిసిన వారిలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గొల్ల అరుణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలమంద శేఖర్ సుందర్ రావు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సురేష్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వెంటపల్లి జాన్ మార్క్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు, పల్నాడు జిల్లా సోషల్ మీడియాఇంచార్జ్ గోదా బాల, కీర్తి పాటి వెంకటేశ్వర్లు, పెనుమాల రమేష్,వెంకటేశ్వర్లు, గోదా స్టీవెన్, జంగా సీతయ్య, పగిడిపల్లి అనే ఓ ఐటీ విజయ్,నేలపాటి నాగేశ్వరావు,గోదా నీలంబరం, జెర్రీపోతు లోకేష్ తదితరులు వున్నారు...

## బాల భిక్షాటన,బాల కార్మికుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

**● డిసిపిఒకి ఎండి దావూద్ వినతి**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ డిస్ట్రిక్ట్ చిల్డ్రన్స్ ప్రొటెస్ట్ ఆఫీసర్ ను కలిసి కరీంనగర్ లో ఉన్న సంచార ముస్లింలలో ఉన్న బాల కార్మికులు, బాల భిక్షాటన కారుల పైన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పసి పిల్లలకు బిక్షాటన కూపం నుంచి విముక్తి కలిగించి విద్య అందించాలని కోరడమైనది, ఇక పైన ప్రత్యేక నిఘా పెట్టాలని, ప్రభుత్వ అధికారులు మరియు సంచార ముస్లిం సంఘం సభ్యులు సయుక్తంగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అక్షరాస్యత శాతం పెరగటం పైన దృష్టి సారించాలని కోరడము జరిగింది.

## 2 కోట్ల రూపాయల నిధులతో రాజంపేట నుండి హాస్టల్ గడ్డ ఈద్గా వరకు సిసి రోడ్ నిర్మాణం

**● రాజంపేట ఫిల్టర్ బెడ్ లోపల సిసి రోడ్, లైటింగ్ ఏర్పాటు ● సెప్టెంబర్ 10 వరకు పనులు ప్రారంభించాలని మున్సిపల్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్ష. రాజంపేట X రోడ్ నుండి ఈద్గా వరకు సిసి రోడ్ వేయించాలని, పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి.రాజం పేట ఫిల్టర్ బెడ్ లోపల ప్రాంగణం లో పూర్తిగా సిసి రోడ్ వేయాలని అధికారులకు తెలిపారు.ఫిల్టర్ బెడ్ లో ఎల్లప్పుడూ వెలుతురు ఉండేలా ప్రత్యేకంగా స్థంబాలు ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన.రాజంపేట నుండి ఈద్గా వరకు సి సి రోడ్డు నిర్మాణం,ఫిల్టర్ బెడ్ లో సిసి, లైటింగ్ పనులకు 2 కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందని జగ్గారెడ్డి కి తెలిపిన అధికారులు.మున్సిపల్ జెనరల్ ఫండ్ ద్వారా సిసి రోడ్ నిర్మాణంతో పాటు ఫిల్టర్ బెడ్ లోపల సిసి,లైటింగ్ పనులు చేసేలా చూడాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి వేరే ఏదైనా. ఫండ్ వచ్చిన తర్వాత జెనరల్ ఫండ్ కు అడ్జెస్ట్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు అనుమతి కోరాలని నిర్ణయం.

# సెప్టెంబర్ 8, 13 తేదీలలో నియోజక వర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు

**● సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు ● రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరు ● పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ 8, 13 తేదీలలో పటాన్చెరు నియోజకవర్గస్థాయి గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పటాన్చెరు పట్టణం వేదికగా నిలువబోతోందని ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యా అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పటాన్చెరువు కేంద్రంగా నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను గౌరవిస్తూ గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన ప్రభుత్వ పాఠశాలల, సెప్టెంబర్ 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా గురు పూజోత్సవ వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ఉద్యమ ఉపాధ్యాయుని ఎంపిక చేసి సన్మానించబోతున్నట్లు తెలిపారు. సమాజ గతిని నిర్ణయించడంలో గురువుల పాత్ర మరువలేనిదని అన్నారు. నవ సమాజ రూపకల్పనలో గురువులు మరింత కీలక పాత్ర పోషించాలని అన్నారు. **సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో మండల స్థాయి SGF క్రీడా పోటీలు.** సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ పోటీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో పాటు. ప్రతి మండలానికి క్రీడల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు వేదికగా పటాన్చెరును ఎంపిక చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఉషారాణి కి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు,. ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమావేశం అయ్యారు.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రహదారుల వివరాలు పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు అడిగి తెలుసుకున్నారు.నూతన రహదారుల మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీసుకెళ్తూ. పంచాయతీ రాజ్ మినిస్టర్ దృష్టికి కూడా లేఖ ద్వారా తెలియపరుస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు.రేపు ప్రారంభం కానున్న పనుల జాతర కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారిని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆహ్వానం అందించారు.నియోజకవర్గంలోని ప్రధానంగా పూర్తిగా దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ యుగేందర్, Dఈలు దీపక్, సుభాష్ ఉన్నారు.

## డాక్టర్ కాయితి శంకర్‌కు టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ అవార్డు...

**- కో-ఆర్డినేటర్‌గా నియామకం**





Bharath Centre for Vocational Training
( An ISO 9001 : 2015 Certified Institution )
STATE COORDIANUTOR LETTER
DATE: 21.08.2025
To,
Dr.KAITHI SHANKAR,
State Coordinator,
Telangana & Andhra Pradesh,
Raikal Town, Jagtial, Telangana - State
Dear Dr.KAITHI SHANKAR,
This has reference to your application and subsequent interview you had with us. We are pleased to welcome you as a team member of BCVT AWARDS,
We like to inform you that have been selected for the post of "State Coordinator, Telangana & Andhra Pradesh, "in Dr.KAITHI SHANKAR .For AWARD PROGRAMME Programmein As you know this programme is for one year from AUGUST – 21st ,2025 to AUGUST – 30th ,2026.
Yours truly,
Ln.Dr.V.Kattabomman,
Country Director,
University of Tolosa -Mexico
BCVT Chairman.
Registration Under
UNIVERSITY OF TOLOSA MEXICO
INTERNATIONAL PROFESSIONAL ACADEMY, UK

**రాయికల్,ఆగస్టు21(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన టొలాసా మెక్సికో అమెరికా యూనివర్సిటీ అవార్డుల కో–ఆర్డినేటర్‌గా డాక్టర్ కాయితి శంకర్‌ను నియమించారు. సమాజ సేవకులకు సరైన గుర్తింపు ఇచ్చే ఉద్దేశంతో ఈ నియామకం జరిగినట్లు యూనివర్సిటీ ఇండియా డైరెక్టర్ కట్ట బ్రహ్మన్ తెలిపారు. ఈ సందర్భంగా రాయికల్‌లో డాక్టర్ కాయితి శంకర్‌కు నియామక పత్రాన్ని అందించారు.డాక్టర్ శంకర్ మాట్లాడుతూ, సమాజంలో ఎంతోమంది సేవ చేస్తున్నప్పటికీ వారికి సరైన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటివారిని గుర్తించి, అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు మరియు డాక్టరేట్ అవార్డు వంటి వాటిని అందించి గౌరవించాలని టొలాసా యూనివర్సిటీ నిర్ణయించిందని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు కట్ట బ్రహ్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, అవార్డుల ఎంపిక నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే జరుగుతుందని స్పష్టం చేశారు.

## ముప్పై మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణి చేసిన అధికారులు

**దంతాలపల్లి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్ద యూరియా పంపిణీ చేయడం జరిగింది.ఈ యూరియా పంపిణి కార్యక్రమం తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి వాహిని, ఎస్సై రాజు వీరి ముగ్గురి సమక్షంలో ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా పంపిణి చేశారు. మొత్తం ముప్పై మెట్రిక్ టన్నుల యూరియాను ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ ఖరీఫ్ సీజన్కు గాను సరిపోయే యూరియా అందుబాటులోకి రానుంది. కావున రైతులెవరు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి వాహిని తెలపడం జరిగింది.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**- 71 మందికి వైద్య పరీక్షలు:**

**ఎం.ఎల్.హెచ్. పి అంజలి**

**నరసింహుల పేట ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు కౌసల్య దేవి పల్లి ఉపకేంద్రము బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 71 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని ఎం.ఎల్.హెచ్.పి జి. అంజలి గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశాలు ధనమ్మ, ఉపేంద్ర, పద్మ. తో పాటుతదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని ఆహ్వానించిన తీజ్ కమిటీ సభ్యులు

**నర్సింహులపేట,ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సింహులపేట మండలంలోని బంజారా హిల్స్ యూనియన్ తీజ్ కమిటీ సభ్యులు గురువారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ను కలిసి తీజ్ నిమజ్జన ఉత్సవానికి ఆహ్వానించారు.ఈనెల 24వ తేదీన తీజ్ నిమజ్జనానికి రావాలని తీజ్ కమిటీ ఎస్పీ ను తప్పక కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.ఎస్పీని కలిసిన వారిలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు దస్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్, తీజ్ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షుడుభూక్యా రమేష్ నాయక్, కమిటీ సభ్యులు వీరన్న , రాజ్ కూమార్,శంకర్,రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

### మృతుడు దుంపల రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి

**యాదాద్రి ఆగస్టు 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా నాయకులు దుంపల రామ్ రెడ్డి మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





# కృతి శెట్టికి కోలీవుడ్ కలిసొచ్చేనా?

తెలుగు తెరపై అందమైన కథానాయికలుగా చాలామంది సందడి చేశారు. అయితే టీనేజ్ లోనే తెరపైకి వచ్చి .. మొదటిలో సినిమాతోనే ఒక ఊపు ఊపేసిన హీరోయిన్స్ చాలా తక్కువనే చెప్పాలి. అలాంటి అతికొద్ది మంది హీరోయిన్స్ లో కృతి శెట్టి ఒకరనే విషయాన్ని ఒప్పుకోవాలి. 'ఉప్పెన' సినిమాతో పరిచయమైన ఈ బ్యూటీ, కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఈ మధ్య కాలంలో ఇంతటి అందమైన అమ్మాయి తారసపడలేదనే అంతా అనుకున్నారు. 'ఉప్పెన' సినిమా చూసిన టీనేజ్ కుర్రాళ్లంతా కృతి శెట్టి అభిమానుల జాబితాలో చేరిపోయారు. ఆమె ఫాలోయింగ్ ఒక రేంజ్ లో పెరిగిపోయింది. అందుకు తగినట్టుగానే మొదటి మూడు సినిమాలతోనే హ్యాట్రిక్ హిట్ కొట్టింది. అయితే ఆ తరువాతనే పరాజయాల పరంపర మొదలైంది. పెద్ద బ్యానర్లు .. క్రేజ్ ఉన్న హీరోలు .. అంతో ఇంతో కంటెంట్ ఉన్న సినిమాలు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సక్సెస్ లేని చోట అవకాశాలు అడుగుపెట్టబోమనడం సహజమే కదా. తెలుగులో అవకాశాల కోసం ఎదురుచూస్తూ కూర్చోకుండా ఆమె కోలీవుడ్ కి తన మకాం మార్చింది. అక్కడ ప్రయత్నాలు ఫలించాయి. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. కార్తీ .. రవి మోహన్ .. ప్రదీప్ రంగనాథ్ సరసన ఆమె మెరవనుంది. ఈ మూడు సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే కావడం విశేషం. ప్రదీప్ రంగనాథ్ జోడీగా చేసిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' వచ్చేనెల 18న విడుదల కానుంది. ఈ మూడు సినిమాలలో ఏ రెండు హిట్ కొట్టినా కృతి మరింత స్పీడ్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.



# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది

%ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు.క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

# తన ఫిట్‌నెస్ సీక్రెట్ చెప్పిన అక్షయ్ కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన ఫిట్‌నెస్‌కు ఎంత ప్రాధాన్యతనిస్తారో అందరికీ తెలిసిందే. తాజాగా ఆయన తన ఆరోగ్య రహస్యాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి తాను పాటించే ఒక ముఖ్యమైన నియమం సాయంత్రం 6:30 గంటలకల్లా రాత్రి భోజనం పూర్తి చేయడమని ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ ఆసక్తికర విషయాలను తెలిపారు.రాత్రి త్వరగా భోజనం చేయడం ఎందుకు ముఖ్యమో అక్షయ్ కుమార్ వివరించారు. "మనం రాత్రి నిద్రపోతున్నప్పుడు కళ్లు, కాళ్లు, చేతులతో పాటు శరీరంలోని అన్ని భాగాలు విశ్రాంతి తీసుకుంటాయి. కానీ, మనం ఆలస్యంగా భోజనం చేయడం వల్ల కడుపు మాత్రం రాత్రంతా పనిచేస్తూనే ఉంటుంది" అని ఆయన అన్నారు. "మనం ఉదయం లేచేసరికి కడుపు విశ్రాంతి తీసుకునే సమయం వస్తుంది. కానీ మనం అల్పాహారం తినడంతో దానికి మళ్లీ పని మొదలవుతుంది. చాలా రోగాలకు మూలం కడుపేనన్న విషయం మనందరికీ తెలుసు" అని ఆయన పేర్కొన్నారు.రాత్రి 6:30 గంటలకు భోజనం చేయడం వల్ల, మనం నిద్రపోయే సమయానికి అంటే 9:30 లేదా 10 గంటలకల్లా ఆహారం పూర్తిగా జీర్ణమై కడుపు కూడా విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇదే తన ఆరోగ్య రహస్యమని, ఇలా చేయడం వల్ల రోగాలు దరిచేరవని సూచించారు. అంతేకాకుండా, తాను ప్రతి సోమవారం ఉపవాసం ఉంటానని అక్షయ్ కుమార్ మరో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "ఆదివారం రాత్రి భోజనం చేశాక, సోమవారం రోజంతా ఉపవాసం ఉండి మంగళవారం ఉదయం భోజనం చేస్తాను" అని ఆయన తెలిపారు.

# 'విశ్వంభర' గ్లింప్స్..

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రెస్టీజియస్ మూవీ విశ్వంభర. చిరంజీవి లీడ్ రోల్ పోషిస్తుండగా.. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి సోషియో ఫాంటసీ అడ్వెంచర్ కథతో తెరకెక్కిస్తున్నారు. చిరంజీవి సరసన సౌత్ సినీ ఇండస్ట్రీ క్వీన్ త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆషిక రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ విలన్ రోల్ లో నటిస్తుండగా.. సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు పోషిస్తున్నారు. బీ టౌన్ బ్యూటీ మౌనీ రాయ్ స్పెషల్ సాంగ్ తో సందడి చేయనుండగా.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న విశ్వంభర షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఆ మూవీ.. ఇప్పుడు వచ్చే ఏడాది సమ్మర్ కు విడుదల కానుంది. ఆ విషయాన్ని చిరంజీవి స్వయంగా అనౌన్స్ చేశారు. ఇప్పుడు ఆయన బర్త్ డే (ఆగస్టు 22) సందర్భంగా గ్లింప్స్ ను గురువారం సాయంత్రం రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం సోషల్ మీడియాలో గ్లింప్స్ ఫుల్ వైరల్ అవుతోంది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. సినిమాపై అంచనాలు పెంచుతోంది. వీఎఫ్ ఎక్స్ కు అధిక ప్రాధాన్యమిస్తూ మూవీ తెరకెక్కినట్లు గ్లింప్స్ బట్టి అర్థమవుతోంది. అయితే ఈ విశ్వంభరలో అసలేం జరిగిందో ఈ రోజైనా చెప్తావా? అంటూ ఓ పిల్లాడి మాటలతో గ్లింప్స్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఒక్కడి స్వార్థం యుద్ధంగా మారి అంతులేని భయాన్నిచ్చింది. అంతకుమించిన మరణశాసనాన్ని రాసింది. కొన ఊపిరితో బతుకున్న ఓ సమూహం తాలూకు నమ్మకం.. అలసిపోని ఆశయానికి ఊపిరి పోసేవాడు ఒకడొస్తాడని.. అంటూ మెగాస్టార్ ను పరిచయం చేశారు. ఆ తర్వాత పిల్లాడు ఎవరినీ అడగ్గా.. చిరును రివీల్ చేశారు. అయితే గ్లింప్స్ లో డైలాగ్ హైలెట్ గా నిలిచింది.




# సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డు... వేతనాల పెంపునకు నిర్మాతల అంగీకారం



గత 18 రోజులుగా తెలుగు సినీ పరిశ్రమను స్తంభింపజేసిన కార్మికుల సమ్మెకు తెరపడింది. కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచేందుకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం కావడంతో, శుక్రవారం నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం కానున్నాయి.

వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు దిగడంతో టాలీవుడ్‌లో చిత్రీకరణలన్నీ నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు ఫిల్మ్ ఛాంబర్, ఎఫ్‌డీసీ, కార్మిక శాఖ రంగంలోకి దిగాయి. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఇరు పక్షాలు ఒకరి సమస్యలను ఒకరు అర్థం చేసుకున్నాయని, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఒప్పందం వివరాలను కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. కార్మికులు 30 శాతం వేతన పెంపు డిమాండ్ చేయగా, సుదీర్ఘ చర్చల తర్వాత 22.5 శాతం పెంపునకు ఇరువర్గాలు అంగీకరించాయని ఆయన వివరించారు. ఈ పెంపు మూడేళ్లలో దశలవారీగా అమలు కానుంది. రూ.2 వేల లోపు వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున పెంపు ఉంటుంది. అదేవిధంగా, రూ.2 వేల నుంచి రూ.5 వేల మధ్య వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున వేతనాలు పెరగనున్నాయి.

ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని, శుక్రవారం నుంచి కార్మికులందరూ విధులకు హాజరవుతారని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని, ముఖ్యమంత్రికి వారు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. తాజా ఒప్పందంతో టాలీవుడ్‌లో మళ్లీ సినిమా చిత్రీకరణలు ఊపందుకోనున్నాయి